నమస్తే తెలంగాణ
హైదరాబాద్
హైదరాబాద్- మేడ్చల్
I | హైదరాబాద్, గురువారం 19 జూన్ 2025 | HYDERABAD

ఎట్టకేలకు శిల్పా లేఅవుట్ ఫేజ్-2 ఫ్లై ఓవర్ ప్రారంభానికి ముహూర్తం ఖరారైంది. బీఆర్ఎస్ హయాంలో గచ్చిబౌలి శిల్పా లే అవుట్ ఫేజ్-2 ఫ్లైఓవర్ పనులను రూ.178 కోట్ల వ్యయంతో ఎస్ఆర్‌డీపీ కింద ప్రారంభించారు. 1.2 కి.మీ పొడవు, 24 మీటర్ల వెడల్పుతో 6 లేన్లతో పూర్తయిన ఈ ఫ్లై ఓవర్‌ను ఈనెల 28న అందుబాటులోకి తీసుకురానున్నట్లు మేయర్ గద్వాల్ విజయలక్ష్మి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ ఫ్లైఓవర్ ప్రత్యేకత ఏమిటంటే.. ఇది ఇప్పటికే ఉన్న రెండు ఫ్లైఓవర్లపై నిర్మించిన 3వ స్థాయి నిర్మాణం. కింద గచ్చిబౌలి జంక్షన్ ఫ్లైఓవర్, దానిపై శిల్పా లేఅవుట్ ఫేజ్ 1 ఫ్లైఓవర్ ఉండగా, ఇప్పుడు దాని పైన ఫేజ్-2 ఫ్లై ఓవర్ నిర్మించారు. ఈ ఫ్లై ఓవర్‌కు దివంగత నేత జనార్దన్‌రెడ్డి(పీజేఆర్) పేరు పెట్టాలని సీఎం రేవంత్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. -సిటీబ్యూరో

ఎయిర్‌పోర్టులో బాంబ్ ఉందంటూ..

బేగంపేట విమానాశ్రయానికి బెదిరింపు కాల్

పోలీసులు, మిలటరీ, డిజాస్టర్ ఫోర్స్‌తో విస్తృత తనిఖీలు

బాంబ్ దొరకకపోవడంతో ఫేక్‌కాల్‌గా నిర్ధారించిన అధికారులు

బేగంపేట, జూన్ 18: బేగంపేట విమానాశ్రయానికి బుధవారం ఉదయం ఓ గుర్తుతెలియని అగంతుకుడి నుంచి బాంబు బెదిరింపు కాల్, మెయిల్ వచ్చింది. అప్రమత్తమైన బేగంపేట పోలీసులు.. మిలటరీతో కలిసి హుటాహుటిన ఎయిర్‌పోర్ట్‌కు చేరుకొని బాంబ్, డాగ్ స్క్వాడ్‌తో విమానాశ్రయంలో తనిఖీలు చేపట్టారు. కొద్దిసేపటికి డిజాస్టర్ ఫోర్స్ కూడా విమానాశ్రయానికి చేరుకున్నారు. విస్తృత తనిఖీలు చేసిన అనంతరం ఎక్కడా బాంబు ఆచూకీ లభించలేదు. దీంతో ఎవరో కావాలనే ఫేక్ కాల్‌చేసి ఉంటారని.. నిందితుడిని గుర్తించి పట్టుకుంటామని పోలీసులు తెలిపారు.

మాగంటికి ఘన నివాళి జేఆర్‌సీ కన్వెన్షన్ సెంటర్‌లో జరిగిన దివంగత ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ దశదినకర్మకు హాజరై ఆయన చిత్రపటానికి నివాళులర్పించిన బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, ఎమ్మెల్యేలు గంగుల కమలాకర్, మల్లారెడ్డి, తలసాని శ్రీనివాస్‌యాదవ్, వేముల ప్రశాంత్‌రెడ్డి, ఎమ్మెల్సీలు మధుసూదనాచారి, మహమూద్ అలీ తదితరులు

అరాచకాలను అడ్డుకుంటాం బుధవారం బీఆర్ఎస్ నేత సర్దార్ కుటుంబసభ్యులను పరామర్శించిన అనంతరం మీడియా సమావేశంలో మాట్లాడుతున్న ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ చిత్రంలో ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్‌యాదవ్, ఎమ్మెల్సీ దాసోజు శ్రవణ్, మాజీ ఎమ్మెల్యే విష్ణువర్ధన్‌రెడ్డి

బుధవారం ప్రెస్‌క్లబ్‌లో నిరసన తెలుపుతున్న అవుట్‌డోర్ మీడియా ఓనర్స్ అసోసియేషన్ ప్రతినిధులు

అయినోళ్లకే అందలం!

- ఆధారపడిన 209 ఏజెన్సీల పొట్టకొట్టిన ప్రజాపాలన సర్కార్
- రేవంత్‌రెడ్డి శాఖలో ఆప్తులకు అందలం ఎక్కించడంపై తీవ్ర విమర్శలు
- నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తున్న నవ నిర్మాణ్ అసోసియేట్
- నోటీసుల ఇచ్చామంటూనే చర్యల విషయంలో అధికారుల తాత్సారం
- కేబీఆర్ పార్కు కేంద్రంగా ప్రకటన దందాపై నోరు విప్పని ప్రభుత్వం
- అన్యాయంపై రోడ్డెక్కిన వందలాది ఏజెన్సీలు

జీవో నం. 68 నుంచి కొన్ని ఏజెన్సీలకే మినహాయింపు

సిటీబ్యూరో, జూన్ 18 (నమస్తే తెలంగాణ) :

కాకులను కొట్టి గద్దలకు పంచిన చందంగా కాంగ్రెస్ సర్కారు వ్యవహరిస్తోంది. వందల కోట్ల రెవెన్యూ మార్గాలను అప్పనంగా ఆప్తులకు కట్టబెడుతున్నది. ఈ విషయంలో చిన్న, మధ్యతరగతి వ్యాపారుల పొట్ట కొడుతోంది. ఇదీ ఒకటి రెండు సందర్భాలు అనుకుంటే పొరపాటే. ఏ పాలసీ తీసుకువచ్చినా, ఏ విధానం అమలు చేసినా పేదలను కొట్టి, పెద్ద గద్దలకు పంచుతోంది. ఇటీవల గ్రేటర్ మున్సిపాలిటీతో పాటు రాష్ట్ర వ్యాప్తంగా చర్చనీయాంశమైన అవుట్‌డోర్ మీడియా ప్రకటనల విషయంలో కాంగ్రెస్ సర్కారు తీసుకున్న నిర్ణయం ఇప్పుడు అత్యంత వివాదాస్పదంగా మారింది. ముఖ్యంగా జీవో నం. 68 నుంచి మినహాయింపు ఇచ్చి తన ఆప్తులను అందలం ఎక్కించింది. ఈ పరిశ్రమపై ఆధారపడిన 209 ఏజెన్సీల పొట్ట కొట్టేలా జీవోకే తూట్లు పొడిచింది. హోర్డింగుల పేరిట నిబంధనలను కాలరాసి కొందరి జేబులు నింపుతోందని.. ఈ రంగంపై ఆధారపడిన వందలాది ఏజెన్సీ నిర్వాహకులు ఇప్పుడు రోడ్డెక్కుతున్నారు. ప్రజా పాలన పేరిట కాంగ్రెస్ సీఎం రేవంత్ రెడ్డి కుటుంబ సభ్యుల అండదండలతో మినహాయింపు పొంది ప్రచారం పేరిట దందా చేస్తున్న తీరుపై తీవ్ర విమర్శలు వెలువెత్తుతున్నాయి.

మిగతా IVవ పేజీలో

హిసాబ్ సెటిల్ చేస్తాం

బీఆర్ఎస్ నేతల జోలికి వస్తే సహించేది లేదు

కాంగ్రెస్ నేతలు, అధికారులకు కేటీఆర్ హెచ్చరిక

- పేదల ఇండ్లను కూలుస్తున్న హైడ్రా, జీహెచ్ఎంసీ అధికారులు ప్రవర్తన మార్చుకోవాలంటూ హితవు
- కాంగ్రెస్ కార్పొరేటర్ వేధింపులతో ఆత్మహత్య చేసుకున్న సర్దార్ కుటుంబసభ్యులకు పరామర్శ అండగా ఉంటామని భరోసా

హైడ్రాను అడ్డం పెట్టుకొని రేవంత్ రెడ్డితో పాటు కాంగ్రెస్ నాయకులంతా బ్లాక్ మెయిల్ దందాలు చేస్తున్నారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆరోపించారు. రేవంత్‌రెడ్డితో పాటు ఆయన సోదరుడు తిరుపతిరెడ్డి, కుటుంబసభ్యులు, కాంగ్రెస్ నేతలు అక్రమంగా ఎఫ్‌టీఎల్ పరిధిలో బంగ్లాలు, విల్లాలు కట్టుకున్నా ఏ ఒక్క ఇంటి జోలికి వెళ్లడానికి సాహసించని హైడ్రా, పేదల ఇండ్ల మీద మాత్రం ప్రతాపం చూపిస్తున్నదని విమర్శించారు.

- సిటీబ్యూరో/బోరబండ, జూన్ 18 (నమస్తే తెలంగాణ)

బీఆర్ఎస్ నేత సర్దార్ కుటుంబాన్ని పరామర్శిస్తున్న ఆపార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

కాంగ్రెస్ కార్పొరేటర్ బాబా ఫసియుద్దీన్ వేధింపులు భరించలేక ఆత్మహత్య చేసుకున్న బీఆర్ఎస్ బోరబండ డివిజన్ మైనార్టీ నాయకుడు మహ్మద్ సర్దార్ కుటుంబాన్ని బుధవారం కేటీఆర్ పరామర్శించారు. ఆయన కుటుంబసభ్యులను ఓదార్చారు. సర్దార్ ఇద్దరు చిన్న పిల్లలను చూసి కేటీఆర్ ఉద్వేగానికి లోనయ్యారు. తన ప్రాణం ఉన్నంత వరకు సర్దార్ కుటుంబానికి అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. సర్దార్ పిల్లలైన ఇద్దరు చిన్నారులకు రూ. 5 లక్షల చొప్పున మొత్తం రూ.10 లక్షల ఫిక్స్ డిపాజిట్ చేయాలనే ఉద్దేశంతో ఆ మొత్తానికి సంబంధించిన చెక్కులను సర్దార్ కుటుంబానికి కేటీఆర్ అందజేశారు. ఆనంతరం మాజీ మంత్రులు తలసాని, మహమూద్ అలీలతో కలిసి కేటీఆర్ మీడియాతో మాట్లాడారు. యూపీలో బుల్డోజర్ రాజ్యం

మిగతా IVవ పేజీలో

బల్దియాలో నకిలీ బర్త్, డెత్ సర్టిఫికెట్ల జారీ!

తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్న కేంద్ర హోం శాఖ

సమగ్ర నివేదిక ఇవ్వాలన్న ఇంటలిజెన్స్ బ్యూరో

సిటీబ్యూరో, జూన్ 18 (నమస్తే తెలంగాణ): జీహెచ్ఎంసీలో నకిలీ బర్త్ అండ్ డెత్ సర్టిఫికెట్ల జారీపై కేంద్ర హోంశాఖ దృష్టి సారించింది. ఈమేరకు రాష్ట్రంలోని ఇంటలిజెన్స్ బ్యూరో అధికారులు జీహెచ్ఎంసీని అప్రమత్తం చేయడంతో పాటు బర్త్ అండ్ డెత్ సర్టిఫికెట్ల జారీలో తగిన జాగ్రత్తలు తీసుకోవాలని హెచ్చరికలు జారీచేసినట్లు సమాచారం. రోహింగ్యాలు, ఇతర దేశస్తులకు సంబంధించి ఇప్పటివరకు జారీ అయిన సర్టిఫికెట్లపై పూర్తి నివేదిక ఇవ్వాలని జీహెచ్ఎంసీని.. ఇంటలిజెన్స్ విభాగం ఆదేశించినట్లు తెలుస్తోంది. గ్రేటర్‌లోని పౌరులతో పాటు ఇతరులకు అక్రమంగా జనన, మరణ ధ్రువపత్రాలను జారీ చేస్తున్నట్లు జీహెచ్ఎంసీపై తీవ్రమైన ఆరోపణలున్నాయి. చార్మినార్, మెహిదీపట్నంతో పాటు పలు సర్కిళ్ల నుంచి సర్టిఫికెట్ల జారీలో దాదాపు 25వేలకు పైగా అక్రమ సర్టిఫికెట్లు జారీ అయ్యాయని గుర్తించిన అధికారులు.. వాటిని రద్దుచేశారు. ఇందులో వేల సంఖ్యలో డెత్ సర్టిఫికెట్లు సైతం ఉన్నాయి.

ఉచిత ఆటో పర్మిట్లను అడ్డుకుంటే తాటతీస్తాం

తెలంగాణ రాష్ట్ర ఆటో రిక్షా డ్రైవర్ల సంఘాల జేఏసీ

రవీంద్ర భారతి, జూన్ 18: జీహెచ్ఎంసీ, ఓఆర్ఆర్ పరిధిలో రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసే ఉచిత ఆటో పర్మిట్లను ప్రైవేట్ ఆటో ఫైనాన్సియర్లు అడ్డుకుంటే తాటతీస్తామని తెలంగాణ రాష్ట్ర ఆటో రిక్షా డ్రైవర్ల సంఘాల జేఏసీ హెచ్చరించింది. హైదరాబాద్, బషీర్‌బాగ్, దేశోద్ధారక భవన్‌లో బుధవారం జరిగిన విలేఖరుల సమావేశంలో తెలంగాణ రాష్ట్ర ఆటో రిక్షా డ్రైవర్ల సంఘాల జేఏసీ కన్వీనర్ వెంకటేశం, ఎస్. అశోక్ (ఏఐటీయూసీ), వి. మారయ్య, మహేశ్ (బీఆర్‌టీయూ) తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వెంకటేశ్ మాట్లాడుతూ నేటికీ సుమారు 80 వేల ఆటో పర్మిట్లు ఆటో ఫైనాన్సియర్లు వద్ద ఉన్నాయని, ఆటో షోరూం ధర రూ. 2 లక్షల 70 వేలకు ఉంటే ఆటో ఫైనాన్సియర్లు ఆటో డ్రైవర్‌కు రూ. 5 లక్షలకు అమ్మి మధ్యలో రూ. 2 లక్షల 30 వేలు అదనంగా లాగుతున్నారన్నారు. ఉచిత ఆటో పర్మిట్లను అడ్డుకుంటే ఫైనాన్సియర్లు తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందని, ఈ ప్రయత్నాలను ఆపకుంటే ఆటో ఫైనాన్సియర్లు కార్యాలయాలను వేలాది మంది ఆటో డ్రైవర్లతో ముట్టడిస్తామని వెంకటేశం హెచ్చరించారు.

అండర్‌గ్రౌండ్‌కు అడ్డుగోడలా మిస్టర్ 10%

- కేబుల్ కొనలేక పోతున్నామంటున్న డిస్కం
- పాతపద్ధతిలో ఓవర్‌హెడ్ లైన్ల వైపే మొగ్గు
- అండర్‌గ్రౌండ్ కేబుల్ పనులకు స్వస్తి..
- ప్రాణాపాయంగా మారుతున్న ఓవర్‌హెడ్ కేబుల్స్

జీహెచ్ఎంసీ పరిధిలో విద్యుత్ సరఫరాకు భూగర్భం నుంచి కేబుల్ వ్యవస్థను ఏర్పాటు చేయాలన్న ప్రభుత్వ యత్నానికి మిస్టర్ 10 పర్సంట్ గండి కొడుతున్నట్టు తెలుస్తున్నది. కేబుల్ కొనుగోళ్లలో తనకు 10 పర్సెంట్ ఇస్తే తప్ప పనులు సాగనిచ్చేది లేదని ఆయన తేగేసి చెప్పినట్టు తెలిసింది. చింతల్‌కుంటలో ఆదివారం ఇద్దరు అమాయకులు 11 కేవీ వైర్లు తెగి మృత్యువాత పడ్డారు. ఓవర్‌హెడ్ వైర్లు ప్రజలకు ప్రాణాంతకమే కాకుండా పలుసార్లు విద్యుత్తు అంతరాయాలకు కారణమవుతున్నాయి. ప్రమాదాల నివారణకు, అంతరాయాలను తొలగించడానికి ఓఆర్ఆర్‌లోపల ఓవర్‌హెడ్ కేబుల్స్ స్థానంలో యూజీ కేబుల్స్ వేయడానికి డిస్కం ప్రణాళికలు సిద్ధం చేసింది. అయితే కేబుల్ విషయంలో పర్సంటేజీ గొడవతో పనులు ముందుకు సాగడం లేదని డిస్కం అధికారులు వాపోతున్నారు. నమస్తే తెలంగాణలో మిస్టర్ టెన్‌పర్సెంట్ కథనం వచ్చిన అనంతరం అధికారుల్లో అలజడి మొదలైంది. నగరంలో డిస్కం పరిధిలో జరుగుతున్న పనుల పురోగతిపై సమీక్షించిన ఉన్నతాధికారులు ముందుగా జూబ్లీ బస్‌స్టేషన్ పనులను ముగించాలని నిర్ణయించారు. - హైదరాబాద్ సిటీబ్యూరో, జూన్ 18 (నమస్తే తెలంగాణ):

హైదరాబాద్ నగరంలో 84,560 కిలోమీటర్ల పొడవున 33 కేవీ, 11 కేవీ, ఎల్‌టీ విద్యుత్తు తీగలుంటే.. అందులో అండర్‌గ్రౌండ్ కేబుల్స్ కేవలం 2237 కి.మీ. మాత్రమే ఉన్నాయి. ఈ నేపథ్యంలో ఓవర్‌హెడ్ లైన్లను తొలగించి అండర్‌గ్రౌండ్ కేబుల్ వ్యవస్థను ఏర్పాటు చేయాలని ప్రభుత్వం సూచించింది. సమ్మర్‌యాక్షన్ ప్లాన్ విషయంలో తాము అనుమతించిన పనులకు అవసరమైన కేబుల్ స్టోర్స్‌లో లేకపోవడంతో ఆ వైర్లను కాంట్రాక్టర్లే కొనుగోలు చేయాలని డిస్కం లేఖలు రాసింది. జూబ్లీబస్‌స్టేషన్ విషయంలో ఓవర్‌హెడ్ పద్ధతిలో కేబుల్స్ వేయాలని, సికింద్రాబాద్‌లో టెండర్లను రివైజ్ చేయాలని నిర్ణయించింది.

జూబ్లీబస్‌స్టేషన్‌లో పాతపద్ధతే..!

జూబ్లీ బస్టాండ్ వద్ద మొత్తం రెండున్నర కిలోమీటర్ల కేబుల్‌లో కేవలం ఎనిమిదివందల మీటర్లు వేయాల్సిన చోట అందుకు అవసరమైన కేబుల్ కొనుగోలు చేయలేక ఓవర్‌హెడ్ పనుల వైపే సంస్థ మొగ్గు చూపింది. నమస్తే తెలంగాణలో మిస్టర్ టెన్‌పర్సెంట్ కథనాలతో కదలిన డిస్కం అధికారులు క్షేత్రస్థాయిలో పనులను పరిశీలించారు. పాత పద్ధతికే మొగ్గుచూపుతూ ఓవర్‌హెడ్ లైన్లు వేసుకోవాలని ఎస్‌పీడీసీఎల్ తమ కాంట్రాక్టర్‌కు సూచించింది. ఇందుకోసం అంచనాలను సవరించుకొని పనులు మొదలుపెట్టాలని చెప్పడంతో పనులు మొదలయ్యాయి.

సికింద్రాబాద్ టెండర్లు రద్దు..!

సికింద్రాబాద్ రైల్వేస్టేషన్ పనుల టెండర్లను రద్దు చేసినట్టు అంతర్గతంగా ప్రకటించిన డిస్కం కాంట్రాక్టర్లు చెల్లించిన ఈఎండీలను తిరిగి వెనక్కు ఇచ్చేసినట్టు తెలిసింది. ఈ టెండర్లను మళ్లీ రివైజ్ చేసి కేబుల్ సరఫరాతో సహా టెండర్లను పిలిచేందుకు సన్నాహాలు చేస్తున్నట్టు సమాచారం. దుండిగల్ ఎయిర్‌ఫోర్స్ అకాడమీ విషయంలోనూ డిస్కం నిర్ణయంపై కాంట్రాక్టర్లు, అధికారుల్లో చర్చ జరుగుతున్నది. లోపల ఓవర్‌హెడ్ లైన్లు వేయడానికి టవర్లకు అనుమతించరని, ఒకవేళ అక్కడ పనులు చేయాలంటే ఖచ్చితంగా కేబుల్ కావలసిందేనని

మిగతా IVవ పేజీలో

సురేశ్‌రెడ్డి (ఫైల్)

కవర్ కట్టుకొని.. హీలియం పీల్చి..

పని ఒత్తిడి తాళలేక సీఏ బలవన్మరణం

శేరిలింగంపల్లి, జూన్ 18: పని ఒత్తిడి తట్టుకోలేక జీవితంపై విరక్తి చెందిన ఓ చార్టర్డ్ అకౌంటెంట్ ఆత్మహత్య చేసుకున్నాడు. ఈ సంఘటన గచ్చిబౌలి పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. కామారెడ్డి జిల్లా పాల్వంచ మండలం, వాడి గ్రామానికి చెందిన నిర్మల సురేశ్‌రెడ్డి (28) బతుకుదెరువు కోసం నగరానికి వలస వచ్చి మణికొండలోని అన్న అజయ్ ఇంట్లో ఉంటున్నాడు. మణికొండలోని ఓ ప్రైవేట్ కంపెనీ సంస్థలో చార్టెడ్ అకౌంటెంట్‌గా పని చేస్తున్నాడు. ఈ నెల 16న ఇంటిని నుంచి వెళ్లిన సురేశ్‌రెడ్డి చెల్లెలు ఇంటికి వెళ్తున్నట్లు చెప్పి..

మిగతా IVవ పేజీలో

ఫ్రెండ్ రిక్వెస్ట్ పెట్టి.. హనీ ట్రాప్ చేసి..

మహిళ పేరుతో ఫేస్‌బుక్‌లో చాటింగ్‌చేసి రిటైర్డ్ ఉద్యోగికి వల.. రూ.38.73లక్షలు కాజేసిన సైబర్ నేరగాళ్లు IIలో

డబుల్ బెడ్రూం ఇండ్లు ఇప్పిస్తామంటూ మోసం..

IIలో